జేఏను జీహెచ్ఎస్‌కు కేటాయించాలి

నెల్లికుదురు, మే 29: డిప్యుటేషన్‌పై జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపిన జూనియర్ అసిస్టెంట్ జి.గణేశ్‌ను తిరిగి నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కేటాయించాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు మండల రాజు అధికారులను కోరారు. నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న గణేశ్‌ను డీఈవో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండానే మూడేళ్లుగా డీఈవో కార్యాలయానికి డిప్యుటేషన్‌పై పంపారని తెలిపారు. ఆయన స్థానంలో జిల్లా కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఒకరిని డిప్యుటేషన్‌పై ఇక్కడి పంపినట్లు పేర్కొన్నారు. నెల్లికుదురు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో సుమారు 50మంది ఉపాధ్యాయులు ఉన్నారని, వారందరికీ మెడికల్, సంప్లిమెంటరీ తదితర బిల్స్ డిప్యుటేషన్‌పై ఈ పాఠశాలకు వచ్చిన జూనియర్ అసిస్టెంట్ చేయలేకపోతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నందున డీఈవో స్పందించి జూనియర్ అసిస్టెంట్ గణేశ్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కేటాయించాలని కోరారు. ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి భువనగిరి కుమారస్వామి, జిల్లా కౌన్సిలర్ పెరుమాండ్ల యాదగిరి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

డోర్నకల్, మే 29: చికిత్స పొందుతూ ఓ మహిళ బుధవారం మృతిచెందింది. హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రాలకుంట తండాకు చెందిన భూక్యా కమలి(55) ఈనెల 25వ తేదీన మద్యం మత్తులో కొడుకు మందలించాడని మనస్తాపంతో ఇంట్లో ఉన్న ఎలుకలమందు తాగింది. దీంతో కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించగా, చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్లైలు, కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కళాశాల గ్రౌండ్‌లో మొక్కను నాటుతున్న జీవ వైవిధ్య కమిటీ సభ్యులు

భావితరాల కోసం మొక్కలు నాటాలి

మహబూబాబాద్ రూరల్, మే 29 : భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జీవ వైవిధ్య కమిటీ సభ్యుడు, హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో జీవ వైవిధ్య కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించే అందరి బాధ్యత అన్నారు. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించి కాలుష్య నియంత్రణకు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. భూగర్భ జలాల కోసం ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలన్నారు. సాదుల శ్రీనివాస్, మల్లయ్య, సుధాకర్‌రెడ్డి, నరసింహారావు, కనకయ్య, కుమార్, రామన్న, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయంలో సమస్యలను పరిష్కరించాలి

ఏడీకి వినతిపత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, మే 29 : జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం ఏడీకి వినతిపత్రం అందజేశారు. డీఈవో కార్యాలయంలో కొన్నేళ్లుగా డిప్యూటేషన్‌పై పనిచేస్తూ విద్యా బోధనకు దూరంగా ఉన్న టీచర్లను తిరిగి పాఠశాలలకు పంపాలని కోరారు. డీఈవో ఆఫీస్‌లో ఏసీజీఈగా పనిచేస్తున్న వారు పూర్తి కాలం ఆఫీస్‌లో ఉంటున్నారని, అలా కాకుండా జాబ్ చార్ట్ ప్రకారం పరీక్షల పని ఉన్నప్పుడే ఉండాలని, మిగతా సమయం పాఠశాలలో బోధనలో ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి డిప్యూటేషన్ లేకున్నా కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాల వేళల్లోనూ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నారని, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన బియ్యాన్ని జిల్లా కేంద్రం నుంచి పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మురళీకృష్ణ, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

జమీల్‌కు పురస్కారం

హైదరాబాద్‌లో అవార్డు అందుకుంటున్న జమీల్

డోర్నకల్, మే 29: పట్టణానికి చెందిన గ్లోబల్ పూర్ పీపుల్ రూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు ఎస్డీ జమీల్‌కు ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎన్టీఆర్ కుమారుడు మోహన్ కృష్ణ చేతులమీదుగా జాతీయ పురస్కారం అందుకున్నాడు. ఈ సందర్భంగా జమీల్‌ను శాలువాతో సత్కరించి జాతీయ పురస్కారాన్ని అందజేశారు. కరోనా సమయంలో పేదలకు అందించిన సేవలను గుర్తించి జాతీయ పురస్కారం అందించినట్లు ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

WANTED

jobs Apply Now!

★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

చిన్నగూడూరు, మే 29: మండల కేంద్రంలోని దాశరథి గ్రంథాలయం వద్ద మూడు బజార్ల సెంటర్‌తోపాటు పలు వీధుల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. చీకటి పడితే వీధుల్లోకి వెళ్లాలంటే జంకుతున్నట్లు చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో సెల్ లైట్ వేసుకొని వెళ్లాల్సి వస్తోందని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఒకరికి గాయాలు

కేసముద్రం, మే 29: మండలంలోని పెనుగొండ క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరికి గాయాలయ్యాయి. ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ మండలం గుమ్మునూర్‌కు చెందిన పాక నాగార్జున బైక్‌పై కేసముద్రం వస్తున్నాడు. కేసముద్రం నుంచి మహబూబాబాద్‌కు వెళ్తున్న బస్సు ఢీకొనడంతో నాగార్జునకు గాయాలయ్యాయి. చికిత్స కోసం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

కేసు నమోదు

గార్ల, మే 29 : ఫారెస్ట్ భూమిలో హద్దురాళ్లు తొలగించినవారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. 25 ఎకరాల ఫారెస్ట్ భూమిలో ఫారెస్ట్ అధికారులు హద్దురాళ్లు పాతారు. మండలంలోని రాంపురం శివారు కొత్త తండాకు చెందిన ధరావత్ వీరన్న, బావుసింగ్ 30 హద్దురాళ్లను పగులగొట్టారు. దీంతో బీట్ ఆఫీసర్లు రామ్‌సింగ్ ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

పాఠశాల పనులను వేగంగా పూర్తి చేయాలి

- 'నమస్తే' కథనానికి అధికారుల స్పందన
- పలు పాఠశాల్లో పనులు పరిశీలించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

వీరారంతండాలో పాఠశాల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

గొల్లచర్లలో పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ రూరల్, మే 29 : అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో ఎంపికైన ప్రాథమిక పాఠశాలల్లో తాగునీరు, మురుగుదొడ్ల మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల విషయంలో 'నత్తే నయం.. అధికారుల పర్యవేక్షణ లోపం' శీర్షికన 'నమస్తే తెంగాణ'లో బుధవారం కథనం ప్రచురితం కావడంతో కలెక్టర్ స్పందించారు. మహబూబాబాద్ మండలం వీరారం, గుండ్ల బోడుతండా, బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న పనులను ఆయన తనిఖీ చేశారు. ఎస్ఎంసీ సభ్యులు, హెడ్ మాస్టర్ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని, పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆదేశించారు.

అదనపు కలెక్టర్ తనిఖీ..

డోర్నకల్/బయ్యారం: గొల్లచర్ల, చాప్లతండా ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో బుధవారం పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జూన్ 5వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో పనులు నిర్మించాలని సూచించారు. విద్యార్థులకు అవసరమయ్యే మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. డోర్నకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస రావు, ఎంపీవో మీర్జా మున్వర్ బేగ్, ఏపీఎం శంకర్ నాయక్, పంచాయతీ ఏఈ అలీ, పంచాయతీ కార్యదర్శి సుధా రాణి పాల్గొన్నారు. బయ్యారం మండల కేంద్రంలోని హరిజన చర్రి, బీసీకాలనీ, జాఫరబాద్ ఎంపీపీఎస్‌లను అదనపు కలెక్టర్ సందర్శించి పనులను పరిశీలించారు. పాఠశాలలు కొద్ది రోజుల్లో ప్రారంభం కానుండగా పనులు మందకొడిగా సాగుతుండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. హెచ్ఎంలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీవో రఘురాంరెడ్డి, ఏఈ ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పనులపై డీఈఓ సమీక్ష

నెల్లికుదురు : మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై ఎంఈఓ గుగులోత్ రాము అధ్యక్షతన బుధవారం డీఈఓ పీ రామారావు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షించారు. ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు. డీఈఓ మాట్లాడుతూ మండలంలోని మొత్తం 31 పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల మరమ్మతులు, మేజర్ మైనర్ రిపేర్లు, విద్యుత్ సౌకర్యం తదితర అభివృద్ధి పనుల నిర్వహణకు 31 పాఠశాలలను ప్రభుత్వం ఎంపిక చేసినట్లు తెలిపారు. జూన్ 7 లోపు పూర్తిచేయాలని తెలిపారు. ఎంపీడీఓ బాలరాజు, ఎంఈఓ గుగులోత్ రాము, ఏపీఎం వరదయ్య, ఏఈఈ రాజు, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎం.సుధాకర్, సీఆర్పీలు బీ కవిత, బీ వీరస్వామి, జే కవిత, మెసెంజర్ యాకయ్య పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న డీఈవో రామారావు



నివాళులర్పిస్తున్న ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, మే 29 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేసన్‌రెడ్డి తల్లి సికింద్రాబాద్‌తండా మాజీ సర్పంచ్ కోడూరు రంగ నాయకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బుధవారం పట్టణ కేంద్రంలోని నివాసంలో మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, భరత్ కుమార్‌రెడ్డి, ఆయూబ్‌పాషా పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే

న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సక్రు

గార్ల, మే 29: ఎన్‌కౌంటర్లు ప్రభుత్వ హత్యలే అని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జీ.సక్రు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కచనపల్లి అమరులను స్మరిస్తూ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేస్తే ప్రభుత్వం ఎన్‌కౌంటర్లు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మటపల్లి వీరభద్రం, మాన్య, మంగయ్య, ప్రసాద్, శ్రీను, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జీ సక్రు

అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ

గోల్డ్‌మెడల్ సాధించిన శివతేజ, సిల్వర్ మెడల్ సాధించిన మాస్టర్ శ్రీధర్

తొర్రూరు, మే 29: అంతర్జాతీయ కుశానో-హ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో తొర్రూరుకు చెందిన శ్రీధర్ కరాటే అకాడమి విద్యార్థి గాదెగాని శివతేజ, కరాటే మాస్టర్ సోమశ్రీధర్ బంగారు, వెండి పతకాలను సాధించి, బుధవారం తొర్రూరుకు చేరుకోగా క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఈనెల 26న మలేషియాలో అంతర్జాతీయ కరాటే పోటీల్లో గాదెగాని శివతేజ అండర్-10 బాలుర బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగంలో ఫైనల్ రౌండ్‌లో శ్రీలంక వ్యక్తిని ఓడించి బంగారు పతకం సాధించాడు. స్పారింగ్‌లో ఐదు రౌండ్లలో గెలిచి ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన వ్యక్తితో పోటీపడి రన్నరప్‌గా నిలిచి వెండి పతకం సాధించాడు. బ్లాక్ బెల్ట్ 30ఏళ్లు పైబడినవారితో కటాస్ సీనియర్ కేటగిరిలో కరాటే మాస్టర్ శ్రీధర్ పాల్గొని ఫైనల్ గ్రౌండ్‌లో మలేషియాకు చెందిన వ్యక్తితో తలపడి రన్నరప్‌గా నిలిచి వెండి పతకం సాధించాడు. ఈ పోటీల్లో తొమ్మిది దేశాల నుంచి 260 మంది పాల్గొనగా తొర్రూరు వాసులు బంగారు, వెండి పతకాలు సాధించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నెల్లికుదురు/కొత్తగూడ, మే 29: నకిలీ విత్తనాలను అమ్మితే కఠినచర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. నెల్లికుదురు మండలంలోని విత్తన, ఎరువుల డీలర్లతో రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏవో నెలకుర్తి రవీందర్‌రెడ్డి మాట్లాడారు. విత్తనాలు అమ్మినప్పుడు వివరాలను రశీదులో రాసి ఇవ్వాలని, రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. అమ్మిన విత్తనాల వివరాల రిజిష్టర్‌ను రోజూ ఏవో, ఏఈవోలు ఫొటోలు తీసి జిల్లా వ్యవసాయ కార్యాలయానికి పంపాలన్నారు. ఏఈవో ప్రవీణ్, ఎరువుల, విత్తనాల షాపు డీలర్లు పాల్గొన్నారు. కొత్తగూడ రైతువేదికలో విత్తన దుకాణాదారులతో కొత్తగూడ మండల వ్యవసాయాధికారి ఉదయ్ సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ జారీ చేసిన అధికారిక విత్తన లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. దుకాణంలో విత్తన లైసెన్స్ ప్రదర్శించాలన్నారు.

నెల్లికుదురు : సమావేశంలో మాట్లాడుతున్న ఏవో రవీందర్ రెడ్డి

ఘనంగా టీపీటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు

జెండాను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

నమస్తే, నెట్‌వర్క్, మే 29 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆవిర్భావ వేడుకలు బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మహబూబాబాద్ కార్యాలయం ఆవరణలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత జెండాను ఆవిష్కరించారు. విష్ణువర్ధన్‌రెడ్డి, బి.రమేశ్, ఉపేందర్, విద్యాసాగర్ పాల్గొన్నారు. గార్ల పట్టణంలో మండల అధ్యక్షుడు శీలంశెట్టి వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ నాయకులు జీ బాలాజీ, రాములు, సామనాయక్, భాస్కర్ పాల్గొన్నారు. కురవిలో టీపీటీఎఫ్ సీనియర్ బాధ్యుడు పూస ఎల్లయ్య జెండాను ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ మాట్లాడారు. నాయకులు గుండ్ల విజయ్ కుమార్, శివ కుమార్, వెంకటేశ్వర్లు, మనోహర్, వెంకన్న, వీరభద్రం పాల్గొన్నారు. దంతాలపల్లి ఎమ్మార్సీ ముందు సంఘం జెండాను ఆ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లూరి రవీందర్ ఎగురవేశారు. ప్రధానకార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, సూరం ఉపేందర్‌రెడ్డి, యాకయ్య, రామలింగం పాల్గొన్నారు. పెద్దవంగర ఎమ్మార్సీలో టీపీటీఎఫ్ జెండాను మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్‌యాదవ్ ఆవిష్కరించారు. సంఘ నాయకులు ఐలయ్య, దేవేందర్‌నాయక్, ఉపేందర్‌రెడ్డి, మురళి, వెంకటేశం, సురేంద్ర కుమార్ పాల్గొన్నారు. నర్సింహులపేట ఎమ్మార్సీ ముందు టీపీటీఎఫ్ జెండాను రిటైర్ ఉపాధ్యాయుడు చంద్రారెడ్డి ఎగురవేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వెంకట్రాం నర్సయ్య, ప్రధానకార్యదర్శి క్రాంతికుమార్, మోహన్ పాల్గొన్నారు. నెల్లికుదురు ఎమ్మార్సీ ఆవరణలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు జి.బాలు సంఘం జెండా ఆవిష్కరించారు. జే రాజు, కే నవీన్ పాల్గొన్నారు. గూడూరు ఎమ్మార్సీ ఆవరణలో సంఘం జెండాను టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు సోమ రవి ఆవిష్కరించారు. సంఘ జిల్లా కార్యదర్శి మహబూబ్‌ఆలీ, ఉపాధ్యాయులు నర్సయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

విత్తన షాపుల్లో విస్తృతంగా తనిఖీలు

పెద్దవంగర, కురవి, గార్ల ఎరువుల షాపుల్లో తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు, పోలీసులు

నమస్తే, నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా విత్తన షాపుల్లో అధికారులు బుధవారం విస్తృతంగా తనిఖీలు చేశారు. మహబూబాబాద్ మండలం ఉత్తరతండా క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఫెస్టిసైడ్ దుకాణాలను రూరల్ ఎస్సై దీపికారెడ్డితో కలిసి ఏవో తిరుపతిరెడ్డి తనిఖీ చేశారు. పెద్దవంగరలోని విత్తన షాపుల్లో ఇన్‌చార్జి ఏవో కుమార్‌యాదవ్, ఏఈవోలు యశస్విని, ప్రవళిక తనిఖీ చేశారు. కురవిలోని విత్తనషాపుల నిర్వాహకులతో రైతు వేదికలో ఏవో మంజూఖాన్, ఎస్సై గోపీ సమావేశం నిర్వహించి, దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాల డీలర్లు రవి, ఉపేందర్, దామోదర్ పాల్గొన్నారు. గార్ల పట్టణంలోని విత్తన షాపులను మండల వ్యవసాయ అధికారి కే.రామారావు, ఎస్సై జీనత్‌కుమార్ విస్తృతంగా తనిఖీ చేపట్టారు. బయ్యారంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, కొత్తపేటలోని మదినా ట్రేడర్స్, బిస్మిల్లా ట్రేడర్స్ షాపుల్లో ఏడీఏ లక్ష్మీనారాయణ తనిఖీలు చేశారు. ధరల పట్టిక, స్టాక్ బోర్డ్, స్టాగ్ రిజిష్టర్, క్యాష్ బిల్, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ పరిశీలించారు. రిజిష్టర్‌ల నిర్వహణ సరిగా లేకపోవడంతో ఆగ్రహించారు. ఏవో రాంజీ, ఏఈవో పుజిత, సురేశ్ తదితరులు ఉన్నారు.

పెద్దనాగారంలోని సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న విద్యుత్ అధికారులు

నిరంతరం విద్యుత్ అందించడమే లక్ష్యం

నర్సింహులపేట/నెల్లికుదురు/దంతాలపల్లి, మే 29: నిరంతరం విద్యుత్ అందించడమే ఎన్పీడీసీఎల్ లక్ష్యమని డైరెక్టర్ హెచ్ఆర్‌డీ అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన నర్సింహులపేట మండలం పెద్దనాగారం 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రం, నెల్లికుదురు మండలం రామాంజపురం, నెల్లికుదురులోని 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం, దంతాలపల్లిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విద్యుత్‌ను అందిస్తూ, వానాకాలంలో అవసరమైన చోట ఏబీ స్విచ్‌లు పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఈదురు గాలులు, తుఫాన్‌లు వచ్చినప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎస్ఈ నరేశ్, డీఈ మధుసూదన్, ఏడీఈ పాపిరెడ్డి, ఏఈలు పాండు, ఏఈ ప్రవీణ్, అజయ్, లోకనాథ్‌రెడ్డి, ఏఈ సింధు పాల్గొన్నారు.

గుట్కా, అంబర్ ప్యాకెట్ల పట్టివేత

అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుంటున్న సీఐ బాబురావు

డోర్నకల్/కొత్తగూడ/గూడూరు, మే 29: కొత్తగూడ మండలంలోని కిరాణా షాపుల్లో దాడులు చేసి గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టుకున్నట్లు గూడూరు సీఐ బాబురావు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సై, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు. గూడూరులోని పలు దుకాణాల్లో ఎస్సై నగేశ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. రూ.66వేల విలువైన గుట్కా, అంబర్‌లను పట్టుకున్నట్లు తెలిపారు. డోర్నకల్ పట్టణానికి చెందిన కిశోర్, లక్ష్మణ్.అన్వేష్ షాపుల్లో తనిఖీ చేసి గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టుకున్నట్లు ఎస్సై సంతోష్‌రావు తెలిపారు. వాటి విలువ రూ.10వేలు ఉంటుందని, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

కుమ్మరికుంట్ల పెద్ద చెరువును పరిశీలిస్తున్న అధికారులు

చెరువు శిఖం పరిశీలన

దంతాలపల్లి, మే 29: మండలంలోని కుమ్మరికుంట్లలో పెద్ద చెరువు భూమి ఆక్రమణకు గురవుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో బుధవారం ఇరిగేషన్ శాఖ డీఈ వినయ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చెరువు భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. ఏఈ మౌనిక, సర్వేయర్ నిత్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు సహదేవ్ పాల్గొన్నారు.

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో కిశోర్

విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకోవాలి

గంగారం, మే 29: రైతులు విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి కిశోర్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని మామిడిగూడెం, దుబ్బగూడెం గ్రామాల్లో రైతులు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన షాపుల్లో విత్తనాలు కొనుగోలు చేసి రశీదు తీసుకోవాలన్నారు. రైతులు పాల్గొన్నారు.

అమ్మాపురంలో పరిశీలిస్తున్న డీపీఎం నళిని, నోడల్ హెచ్ఎం బుచ్చయ్య

స్కూల్ యూనిఫాం సకాలంలో అందించాలి

డీపీఎం నళిని

తొర్రూరు, మే 29: విద్యార్థులకు స్కూల్ యూనిఫాం సకాలంలో అందించాలని డీఆర్‌డీఏ డీపీఎం నళిని నారాయణ అన్నారు. మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు మహంకాళి బుచ్చయ్యతో కలిసి వెలికట్ట, అమ్మాపురం, కంఠాయపాలెంలోని స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రాలను పరిశీలించారు. సకాలంలో విద్యార్థులకు యూనిఫాంలు అందించేలా మండలాన్ని నాలుగు క్లస్టర్లుగా విభజించి మహిళా సమైక్యల ద్వారా కుట్టు కేంద్రాలకు బట్ట అందజేసినట్లు తెలిపారు. రోజు వారీగా ఎన్ని జతల యూనిఫాంలను కుట్టారో తెలియజేయాలని ఏపీఎం సంజీవరావుకు సూచించారు. ఈ వివరాలను కలెక్టర్‌కు రోజువారీగా నివేదించనున్నట్లు తెలిపారు.